


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 183 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 25 జూన్ 2025 | వెల : 2-00

# వైసీపీకి కలిసి రాని కాలం

- పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా?
- వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు?
- ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా?
- పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా?
- అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి
- ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు..
- చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది.

స్వర్ణసాగరం గుంటూరు

వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం - మిగతా3లో






# నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?

- లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?
- మేనిఫెస్టోలో చెప్పడమే కాదు.. బాండ్లు కూడా ఇచ్చారు కదా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సంగతేంటి?
- కూటమి ప్రభుత్వానికి వైఎస్ జగన్ ప్రశ్నలు
- 'యువత పోరు' సక్సెస్‌పై హర్షం
- 'యువత పోరు' విజయవంతానికి సహకరించిన అందరికీ వైఎస్ జగన్ అభినందనలు

# చేసిన మంచి చెబుదాం





## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్

ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం

## 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్దలు కొట్టేసిన శశిథరూర్

"ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి.



## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!

రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు



# ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారు
- గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసింది.

స్వర్ణసాగరం, అమరావతి

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. - మిగతా3లో



# 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్ధలు కొట్టేసిన శశిథరూర్

జపీయూష్ గోయల్‌తో సెల్ఫీ దిగడం, ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆకాశానికి ఎత్తడం, భారత ప్రధాని నరేంద్ర మోదీని పొగడడం, అదే తరుణంలో కాంగ్రెస్‌తో విభేదాలున్నాయని అంగీకరించడం.. ఇవన్నీ వేటికి సంకేతాలుగా భావించొచ్చు!. ఇదే విషయాన్ని తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వద్ద ప్రస్తావించగా.. ఆయన చిరునవ్వుతో అదేం లేదంటున్నారు. తాజాగా .. సోమవారం(జూన్ 23న) %ఉష్ట్రవ ఎఅఅసబ% పత్రికలో శశిథరూర్ రాసిన ఓ వ్యాసం పబ్లిష్ అయ్యింది. ఆపరేషన్ సిందూర్.. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విదేశాంగ ప్రచారం భారతదేశ ఐక్యతను, సంకల్పాన్ని సూచించిందని ఆ కథనంలో థరూర్ రాశారు. ఈ వ్యాసాన్ని ప్రధానమంత్రి కార్యాలయం కూడా షేర్ చేయగా.. బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందిస్తూ "శశిథరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని లోపాలను.. ఆ పార్టీలోని విభేదాలను బహిర్గతం చేశాయి" అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలన్నీ బీజేపీలో చేరికకు సంకేతాలుగా భావించొచ్చా? అని మంగళవారం ఎదురైన ప్రశ్నకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందించారు. ఇవేవీ నేను బీజేపీలో చేరతానన్న సంకేతం కాదని స్పష్టత ఇచ్చారాయన. "విదేశాంగ మిషన్ విజయాన్ని మాత్రమే నేను ఆ వ్యాసంలో ప్రస్తావించా. ఇది అన్ని పార్టీల ఐక్యతను ప్రతిబింబించే విషయం మాత్రమే" అని అన్నారాయన. "ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి. అయితే ఇది బీజేపీనో, కాంగ్రెస్ తీసుకొచ్చిన విదేశాంగ విధానం కాదు. ఇది భారతదేశ విదేశాంగ విధానం. సుమారు 11 ఏళ్ల కిందట పార్లమెంట్‌లో విదేశాంగ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. అంత మాత్రాన నేను ప్రధాని మోదీ పార్టీలో చేరతానని కాదు. ఇది జాతీయ సమైక్యతకు సంబంధించిన ప్రకటన మాత్రమే" అని కుండబద్ధలు కొట్టారాయన. అంతకుముందు.. కాంగ్రెస్ అధిష్టానంతో



తనకు కొన్ని విషయాల్లో విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి నాలుగు గోడల మధ్య చర్చించుకుంటే పరిష్కారం అయ్యే విషయాలేనని, వాటి గురించి సమయం వచ్చినప్పుడు చెబుతానని థరూర్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు." గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు నా విజయంలో కీలక పాత్ర పోషించారు. నేను ఇప్పటికీ కాంగ్రెస్‌కు విదేయుడినే. పార్టీకి అవసరమైతే పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇతర పార్టీలో చేరే ఆలోచన ఏమాత్రం లేదు" అని ఆ సమయంలో అన్నారయన. అలాగే, తాను ప్రజాస్వామ్యవాదిగా, మతతత్వానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయాన్ని నమ్మే వ్యక్తినంటూ గతంలోనూ ఆయన చాలాసార్లు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. అయితే ఆ పార్టీ సీనియర్ సభ్యులు థరూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆకాశానికి ఎత్తుతున్నారు. అలాగే.. ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటన విషయంలో కాంగ్రెస్ లైన్‌కు భిన్నంగా థరూర్ వ్యవహరించడమూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే థరూర్ తాజా వ్యాఖ్యలతో ఆయన బీజేపీలో చేరతారన్న ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది.

# శ్రీకాళహస్తిలోని బీసీ హాస్టల్‌లో 16 మంది విద్యార్థులకు అస్వస్థత











### నలుగురు పరిస్థితి విషమయం
### ఫుడ్ పాయిజన్‌నే కారణం
### వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని బిసి హాస్టల్‌లో 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది మంగళవారం టిఫిన్ చేసిన విద్యార్థులకు మోషన్స్ వామిటింగ్ అయ్యి కడుపు నొప్పి తో ఇబ్బంది పడ్డారు. హాస్టల్లో వార్డెన్ విద్యార్థులకు మాత్రలు ఇచ్చినా కూడా కడుపు నొప్పి తగ్గకపోవడంతో శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి తీసుకొచ్చారు. డాక్టర్లు విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు పరిస్థితి ఇబ్బందిగా ఉందని డాక్టర్లు తెలిపారు. విద్యార్థి సంఘ నాయకులు కత్తి రవి, జాకీర్లు, వినోద్, విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్నారు. కీచక వార్డుని సస్పెండ్ చేయాలంటూ విద్యార్థి సంఘ నాయకులు కత్తి రవి అన్నారు. వంటలు సరిగా లేవని విద్యార్థులు తినకపోయిన కూడా వారిని ఇబ్బంది పెట్టి తినని వారిని కొడుతున్నారని విద్యార్థులు కత్తి రవికి చెప్పడంతో ఆ వార్డును వెంటనే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో విద్యార్థుల సంఘ నాయకులతో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్నారు. ఈ వార్డెన్ ఏర్పేడు, పాపా నాయుడుపేట, రేణిగుంట హాస్టళ్లకు వార్డునగా పని చేస్తున్నాడు. గతంలో పాపా నాయుడుపేట హాస్టల్లో సక్రమంగా పనిచేయలేదని అతనను అక్కడి నుంచి తొలగించారు. రాజకీయ నాయకులు అండదండలతో అధికారుల ను చేతిలో పెట్టుకుని శ్రీ కాళహస్తికి ఇన్చార్జిగా వేసుకున్నారు. ఇలాంటి వార్డెన్ ను విధుల నుంచి పూర్తిగా తొలగించాలని అన్నారు.

**విద్యార్థులను వివరణ కోరగా..**

ఆ కీచక వార్డెన్ భోజనం సరిగా లేదని చెప్పినా కూడా వారిని కొట్టి మరి భోజనం తినిపిస్తున్నారు. ఆయనకు భయపడి విద్యార్థులు తల్లిదండ్రులకు కూడా భోజనం బాగా లేదని చెప్పుకోలేని పరిస్థితి. మెనూ ప్రకారం భోజనం పెట్టడట ఆయనకు ఇష్టం వచ్చిన వంటలు చేయించి పెడతాడు అది తినకపోతే కొడతాడు.. ఇది ఆ వార్డును పరిస్థితి. ఇలాంటి వార్టానికి మరో మూడు హాస్టల్లో కూడా బాధ్యతలు ఇచ్చారు. ఉన్నతాధికారులకు ఈయన ఏమి మాయ మాట చెబుతున్నారు కానీ ఈయన ఏది అడిగితే హాస్టల్ కళ్ళు మూసుకొని చేస్తున్నారు. ఇక ఇతని నిర్వాహం చూస్తే విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్నాడు. స్వయంగా స్వర్ణసాగరం విద్యార్థులను విచారించగా ఆ వార్డెన్ విద్యార్థుల పైన చేస్తున్న ఆగడాలను అస్వస్థతకు గురైన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్న ఇలాంటి వార్డను విధుల నుంచి తొలగించకపోతే ఎన్నో పరిణామాలు ఎదురుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థి ల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు.. కొనసాగుతున్న యుద్ధం?

**జెరూసలేం:** పశ్చిమాశియాలో యుద్ధం పున:ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ తూట్లు పొడిచింది. ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడింది. దీంతో ఇజ్రాయెల్ కాల్పుల్ని తిప్పికొట్టింది. ఇరాన్‌పై ప్రతిదాడులకు దిగింది. దీంతో గంటల వ్యవధిలో ఇరు దేశాల మధ్య యుద్ధం పున:ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్ ఇచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ దాడులకు దిగిందని హెచ్చరించింది. దాడులు ఇలాగే కొనసాగితే కోలుకోలేని నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఇజ్రాయెల్ వార్నింగ్ ఇరాన్ స్పందించింది. ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విమరణ ఒప్పందం జరిగిన తరువాత తాము ఎలాంటి కాల్పులు జరపలేదని . అయినప్పటికీ ఇరుదేశాల మధ్య కాల్పుల మోత మోగూతూనే ఉంది. 12 రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముగింపు పలికారు. ఇరు దేశాలు తన మధ్యవర్తిత్వం వల్ల యుద్ధం ఆగిపోయింది.ఇజ్రాయెల్, ఇరాన్‌లు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని తన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. దీంతో పశ్చిమాశియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగిసినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై భీకరదాడి చేసింది. ఇజ్రాయెల్ సైతం అదే తరహాలో ఇరాన్ దాడుల్ని ప్రతిఘటించింది. ఇరాన్ దాడుల్ని జ్రాయెల్ భూభాగంలోకి క్షిపణులను ప్రయోగించిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్)మంగళవారం ఆరోపించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంతో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పూర్తి కాల్పుల విరమణ అని ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఈ దాడులు జరిగాయి.



## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన 78వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్న విషయం తెలిసిందే. పాట్నాలోని నివాసంలో 78 కిలోల భారీ లడ్డూ కేక్‌ను పొడవైన కత్తితో కట్ చేశారు. ఆయన అనుచరులు, పార్టీ నేతలు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'లాలూ యాదవ్ జిందాబాద్' అని నినాదాలు చేశారు. ఈ వయసులో ఆయన మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం.

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!



**ఇంటర్నెట్ డెస్క్:** ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ట్రంప్ సహనం కోల్పోయిన వేళ..



## అంత మాట అనేశారేంటి?

**వాషింగ్టన్:** ఇజ్రాయెల్-ఇరాన్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అంత ఎత్తున లేచారు. తన మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ అని ఇరు దేశాలు ప్రకటించిన కాసేపటికే మళ్లీ క్షిపణులతో యుద్ధానికి దిగడంపై ట్రంప్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. 'నాకు చెప్పిందేమిటి?.. మీరు చేస్తున్నదేంటి? అని ట్రంప్ మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. సహనాన్ని కోల్పోయి అభ్యంతరకర పదజాలాన్ని కూడా వాడారు. ఇక వారి ఇస్టం.. వారికిష్టమొచ్చింది చేస్కుంటారు అంటూ ట్రంప్ మీడియా సాక్షిగా అసహనం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ః మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆటు తర్వాత ఇరు దేశాల కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చినట్లు తెలిపారు. ఇక ఒకరిపై ఒకరు కత్తులు దూసుకోరంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు తిరిగి సొంత గడ్డపైకి వచ్చేస్తాయని, అదే సమయంలో ఇరాన్ కూడా ఒక మెట్టు దిగిందన్నారు. ఇక తక్షణమే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ తెలిపారు.

## అవన్నీ ఊహాగానాలే.. ఎయిరిండియా 'బ్లాక్ బాక్స్' అంశంపై రామ్మోహన్ నాయుడు క్లారిటీ

**పుణె:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. "అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది" అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి" అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య

# నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?



**తాడేపల్లి:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చేసిన మోసంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువతీ, యువకులు చేపట్టిన 'యువత పోరు' సక్సెస్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'యువత పోరు' పేరిట రోడ్డెక్కి తమ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం కళ్లు తెరిచేలా బ్రహ్మాండంగా విజయవంతం కావడంలో సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ నిరసన కార్యక్రమంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై నిన్న(సోమవారం) నరసరావుపేటలో పోలీసుల లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు వైఎస్ జగన్.

**లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?**

'నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడమే కాకుండా ప్రతి ఇంటికీ వెళ్లి వివిధ రకాలుగా బాండ్లు పంచారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు, యువకులు ఉన్నారో అంతమందికీ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేల చొప్పున ఇంత వస్తుందని లెక్కలు వేసి మరీ, బాండ్లు ఇచ్చారు. చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ఆ మేరకు జూన్ – 2024 నుంచి వారి వారి ఖాతాల్లో జమ అవుతుందని, ప్రజలకు బాండ్లు రాసిమరీ ఇచ్చారు. టీడీపీ అధికార గెజిట్ ఈనాడు దినపత్రికలో రాష్ట్రంలో ఉపాధికోసం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారు కోటిన్నరపైనే ఉన్నారని రాస్తే, మీ మేనిఫెస్టో, మీరు ఇంటింటికీ పంచిన బాండ్ల ప్రకారం నెలకు రూ.3వేల చొప్పున ఈ ఏడాది కాలంలో మీరు ఎంతమందికి నిరుద్యోగ భృతి ఇచ్చారు? ఒక్కరికీ ఇవ్వకపోగా, ఈ ఏడాది మళ్లీ ఎగరగొట్టే మోసానికి దిగారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ మాట ఏమైంది?**

మరోవంక 2024 జనవరి–మార్చి త్రైమాసికానికి సంబంధించి విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అదే సంవత్సరం 2024లో చెల్లింపులు చేయాలి. ఎన్నికల కారణంగా అది నిలిచిపోయింది. అప్పటినుంచి ఈ జూన్–2025వరకూ 6 త్రైమాసికాలుగా మొత్తంగా రూ.4,200 కోట్లు పెండింగ్. ఇందులో ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. వసతి దీవెన కింద ఏప్రిల్–2024న చెల్లించాల్సిన ఒక విడత, ఈ ఏడాది ఏప్రిల్–2025 లో చెల్లించాల్సిన మరో విడత కలిపి రూ.2,200కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,400 కోట్లకు గానూ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మీరు ఇవ్వకపోవడంతో ఇవాళ విద్యార్థులు చదువులు మానుకుని, పనులకు పోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

**ఇకనైనా తప్పులు సరిదిద్దుకోండి..**

చంద్రబాబుగారూ మీరు చేయాల్సింది చేయకుండా, ఎగరగొట్టినందుకు ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణగదొక్కే ప్రయత్నంచేస్తున్నారు. వీళ్లంతా చేసిన తప్పేమిటి? కేవలం కలెక్టర్‌ను కలిసి డిమాండ్ పత్రం ఇవ్వాలనుకోవడం తప్పా? మీరు ఇస్తామన్న వాటికోసం కూడా డిమాండ్ చేయడం తప్పా? మీ రెడ్‌బుక్ రాజ్యాంగ పాలనకు నిన్న నరసరావుపేటలో జరిగిన ఘటన నిదర్శనం కాదా? రోజురోజుకూ మీ అబద్ధాలు, మీ మోసాలు, మీ దౌర్జన్యాలు, మీరు చేస్తున్న పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది. ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకోండి' అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# చేసిన మంచి చెబుదాం

- రూ.273 కోట్లతో పొగాకు రైతును ఆదుకున్నాం
- ఇలా చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం
- అయినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం
- మంత్రులంతా ఇలాంటివాటిపై దృష్టి పెట్టాలి
- రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి
- జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఏడాది సంబరాలు
- నెలాఖరులోపు డీఆర్సీ సమావేశాలు జరపాల్సిందే
- ఏడాదిలో రెవెన్యూ సమస్యలకు చెక్ పెట్టాలి
- క్యాబినెట్ సమావేశంలో సీఎం దిశానిర్దేశం
- ఇప్పటిదాకా మంచి చేసీ చెప్పుకోలేకపోతున్నాం
- 1 నుంచి ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరగాలి
- మిత్రపక్షాల నేతలనుకలుపుకొని వెళ్లాలి
- మంత్రులు ఎన్నికలహామీలపై దృష్టి పెట్టాలి

**అమరావతి**

'పొగాకుకు గతంలో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద రైతులకు తగిన ధర లభించేలా చేసేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.273 కోట్లు నిధులు విడుదల చేసింది. దేశచరిత్రలోనే ఇలా చేయడం ప్రథమం. ఈ స్థాయిలో మంచి పనులు చేస్తున్నా, వాటిని చెప్పుకోవడంలో మనం విఫలమవుతున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తంచేశారు. మంత్రులందరూ ఇలాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం క్యాబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం, మంత్రుల నడుమ చర్చ జరిగింది. రైతుల పట్ల మనకున్న చిత్తశుద్ధికి.. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని ఆయన చెప్పారు. కానీ ప్రజలకు ఇలాంటి విషయాలు చెప్పుకోలేకపోతున్నామని అన్నారు.

'గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అభివృద్ధిపైనా దృష్టి సారించాం. రైతులను ఆదుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మంత్రులు చొరవ తీసుకుని ఈ విషయాలను ప్రజల్లో చర్చకు పెట్టాలి. ఈ ఏడాది పొగాకు రైతులకు జరిగినట్లు మున్ముందు ఇతర పంటల రైతులకు జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పరిస్థితులను బట్టి.. డిమాండ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటల వైపు వారిని ప్రోత్సహించాలి. ఇందుకు మంత్రులు చొరవ చూపాలి. డిమాండ్‌కు తగ్గట్లు వాణిజ్య పంటలు వేసేలా చూడాలి. పురుగు మందుల వాడకంపై మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి రైతులను చైతన్యపరచాలి' అని కోరారు. ఏడాది పాలనపై 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాలను జిల్లా, నియోజకవర్గ స్థాయుల్లోనూ నిర్వహించాలని, జిల్లా స్థాయిలో ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఇవి జరపాలని చంద్రబాబు ఆదేశించారు. జూలై 1 నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరగడం ప్రారంభించాలని, కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలని చెప్పారు.



**ఆర్థికేతర హామీలు త్వరగా అమలుచేయాలి..**

ఎన్నికల హామీల అమలుకు సంబంధించి ఆర్థిక అంశాలు, ఆర్థికేతర అంశాలను వేరు చేయాలని చంద్రబాబు సూచించారు. ఆర్థికేతర అంశాలను వీలైనంత త్వరగా అమలు చేయాలని, ఆర్థికంగా ముడిపడినవాటిని రెండు నెలల్లో అమలు చేసేలా ప్రయత్నాలు ప్రారంభించాలని మంత్రులను ఆదేశించారు.

**డీఆర్సీ సమావేశాలపై నిర్లక్ష్యం వద్దు**

జిల్లా ఇన్‌చార్జి మంత్రులు జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశాలు తప్పకుండా నిర్వహించాలని, కొందరు మంత్రులు వాటిని సక్రమంగా జరుపడం లేదని సీఎం ఆక్షేపించారు. ఇప్పటి వరకు సమావేశాలు పెట్టని జిల్లాల్లో ఈ నెలాఖరులోపు పెట్టాలని ఆదేశించారు. జిల్లాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వపరంగా ఇచ్చిన హామీలపై ఇన్‌చార్జి మంత్రులు సమీక్షించాలని, వాటి అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక రూపొందించాలని స్పష్టం చేశారు. వారు జిల్లా పర్యటనలకు వెళ్లినప్పుడు ఆయా ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. 3 నెలలకోసారి ప్లానింగ్ బోర్డు సమావేశం కావాలని, జిల్లాల్లో ప్రాజెక్టుల పురోగతిపై నివేదికలివ్వాలన్నారు.

**అభివృద్ధిని పరుగులెత్తించాలి..**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాను 24/7 అందుబాటులో ఉంటానని, ఏడాదిలోపు రెవెన్యూ సమస్యలను నూరు శాతం పరిష్కరించేలా అడుగులు వేయాలని సీఎం నిర్దేశించారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి వీడాలని సూచించారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రతి మంత్రీ పని చేయాలన్నారు. పదవులు చేపట్టి ఏడాది పూర్తయిందని, ఇప్పటికే సబ్జెక్టుపై పట్టు వచ్చి ఉంటుందని, ఇకపై అభివృద్ధిని పరుగులెత్తించాలని స్పష్టంచేశారు.

**ఆర్సెలార్ పనులు సెప్టెంబరులోనే..**

అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమ పనులు ఈ ఏడాది అక్టోబరులో.. వీలైతే సెప్టెంబరులోనే ప్రారంభించి తొలి దశను 2028 నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అమరావతిలో ప్రభుత్వపరంగా భారీ కన్వెన్షన్ హాలు నిర్మించాలన్నారు. వీలైనంత త్వరగా దీనిని అందుబాటులోకి తీసుకొస్తే భారీ ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ సులువవుతుందని అభిప్రాయపడ్డారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ విజయవంతంపై సీఎం ప్రశంసలు కురిపించారు. మంత్రి కొల్లు రవీంద్ర బాగా చేశారని, ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సూచించారు. పోలవరం, తిరుపతిలాంటి చోట్ల కన్వెన్షన్ సెంటర్లు, హెూటళ్ల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలన్నారు.

## వైసీపీకి కలిసి రాని కాలం

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమిసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

# చంద్రబాబు.. మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు'

**తాడేపల్లి :** ఏపీఎండీసీ తన ఖనిజ సంపదను మరోసారి తాకట్టుపెట్టిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బుగ్గన రాజేందరనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం ఈరోజు(మంగళవారం, జూన్ 24వ తేదీ) రూ. 5,500 కోట్లు అప్పు చేయడానికి వెళ్లిందనే విషయానని ఆయన తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వంపైపై బుగ్గన ధ్వజమెత్తారు. ' ఆస్తులనుగానీ, మద్యం ఆదాయాన్నిగానీ తాకట్టు పెట్టటం లేదని చంద్రబాబు గతంలో చెప్పారు. కానీ ఇప్పుడు చేస్తున్నదేంటి?, అప్పు చెల్లించకపోతే నేరుగా రాష్ట్ర ఖజానా నుండే తీసుకునేలా అప్పుల వారికి అధికారం కట్టబెట్టారు. అసెంబ్లీ ఆమోదం ఉంటే తప్ప నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ చంద్రబాబు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి తప్పుడు పనులు చేస్తున్నారు. ఈ వ్యవహారం కోర్టులో ఉన్నా మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు. లక్షా 91 వేల కోట్ల విలువైన 436 గనులను యధేచ్ఛగా తాకట్టు పెట్టేశారు. ప్రయివేటు పార్టీకి వెసులుబాటు కల్పించడం దారుణం. మా హయాంలో అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక, వెనుజుల అవుతోందంటూ విష ప్రచారం చేశారు. మా హయాంలో 13% అప్పులు చేస్తే చంద్రబాబు హయాంలో 27% అప్పులు చేస్తున్నారు. మరి అప్పుడు మాట్లాడిన వారంతా ఇప్పుడు ఏమయ్యారు?, చేసిన అప్పులన్నీ ఏమవుతున్నాయి?, పోలవరం నిర్మాణానికి వచ్చిన రూ. 5,052 కోట్లు ఏం చేశారు?, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైఎస్ఆర్, వైఎస్ జగన్ ఎంతో కృషి చేశారు.




పర్యావరణ అనుమతులు సహా అనేక క్లియరెన్సులు వారే తెచ్చారు. కానీ చంద్రబాబు మాత్రం తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలలో రివేంజులు కాదు, రియలైజేషన్ ఉండాలి. అంతేకానీ ప్రతిరోజూ అక్రమ కేసులు పెట్టుకుంటూ వెళ్లటం సరికాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చంద్రబాబు అప్పులు చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించటం లేదు?, రాజధాని నిర్మాణానికి అప్పట్లో శివరామకృష్ణన్ కమిటీని వేశారు. రాష్ట్రమంతటా తిరిగి అభిప్రాయాల సేకరణ చేశారు. కానీ ఆయన రిపోర్టును పక్కనపెట్టి 1500 ఎకరాల్లో రాజధాని కడతామని చంద్రబాబు చెప్పారు. ఆ తర్వాత 35 వేల ఎకరాలను సేకరించారు. అసలు రాజధాని కట్టాలనుకుంటున్నారా? నగరాన్ని నిర్మించాలనుకుంటున్నారా?, పచ్చని పొలాలను పాడు చేస్తున్నారు' అని బుగ్గన మండిపడ్డారు.

## మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ : ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల సమస్యలతో పాటు గురుకులాలు, బీసీ కార్పొరేషన్లలో ఉద్యోగుల సమస్యలను మంత్రి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసిందన్నారు. హక్కులు గళమెత్తిన ఉద్యోగులపై కేసులు బనాయించి, వేధింపులకు, బెదిరింపులకు గురిచేసిందన్నారు. చివరికి జీతాలు సైతం సరిగ్గా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం దారిమళ్లించిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు కీలకమని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై బనాయించిన అక్రమ కేసులను తొలగించడంతో పాటు బీసీ గురుకులాలతో పాటు కార్పొరేషన్ల ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని అన్నారు. అంతకు ముందు మంత్రి సవితను ఏపీ ఎన్జీవో సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వెలుగులోకి నిత్య పెళ్లి కూతురు కతలు

**ఏలూరు :** పెళ్లయి విడాకులు తీసుకున్నారా.. లేదా వివాహం కాలేదన్న డిప్రెషన్లో ఉన్నారా.. అయితే మీకు ఫోన్ ద్వారా కానీ, ఎవరైనా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా కానీ మీకు చక్కని అమ్మాయి ఉంది.. చాలా మంచిది.. చాలా అందంగా ఉంటుంది.. అంటూ చెబితే మీరు అమ్మాయి ఫోటోచూసి ఉబ్బితబ్బిబ్బయ్యి పోకండి.. ఇలా చాలా మందే ఇలా మోసపోయారు.. ఈ విషయం ఎవరో చెబితే పెద్ద విషయం కాదు కానీ స్వయంగా మోసపోయిన బాధితులే బాబోయ్ ఈ నిత్య పెళ్లి కూతురు వలలో పడి మోసపోయామని ఏకంగా జిల్లా ఎస్పీకే ఫిర్యాదు చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారని ఇటీవలే పశ్చిమ గోదావరి జిల్లాలో కేసు నమోదయ్యింది.. అయితే ఈ కేసు విషయంలో న్యాయం కోరుతూ నిత్య పెళ్లికూతురిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారుతమ లాంటి వారిని మోసం చేసి 12 పెళ్లిళ్లు చేసుకుందని, ఆ తరువాత తమ వద్ద మొత్తం డబ్బు,బంగారం లాగేసి ఆపై సెక్షన్ 498 కేసులు పెట్టి వేధిస్తోందని వారంతా జిల్లా ఎస్పీ వద్ద వాపోయారు.. ఈ నిత్య పెళ్లికూతురు వలలో పడి మోసపోయిన తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీకు విజ్ఞప్తి చేశారు..వైవాహిక జీవితంలో మనస్పర్థలు వచ్చో లేక మరే కారణం చేతనైనా విడిపోతే వారిలో చాలా మంది డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు.. సరిగ్గా ఈ నిత్య పెళ్లికూతురుకు వీళ్లే టార్గెట్‌గా మారుతున్నారని బాధితులు వాపోయారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారని, ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుని, బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారని బాధితులు గొల్లు మన్నారు.. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# “గిరిజన బాలిక చెంచమ్మకు పూర్తి రక్షణ”

## యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 24



ఇటీవల కుటుంబీకుల వాతలతో గాయపడిన గిరిజన బాలిక గందల్లచెంచమ్మకు తమ ద్వారా పూర్తి రక్షణ కల్పిస్తామని నెల్లూరు యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరిశ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ బాలికకు సంబంధించిన పూర్తి వివరాలనుఆయన వెల్లడించారు ఇందుకూరుపేటమండలం కాకర్ల దిబ్బ గిరిజన కాలనీలో గిరిజన బాలబాలికలను గురుకుల పాఠశాలలలో చేర్పించే క్రమములో 19-06-2025 గురువారం బాల బాలికల తల్లి తండ్రులతో మాట్లాడే క్రమములో గందల్ల చెంచమ్మ కు తల్లి తండ్రులు లేరని ప్రస్తుతం వాళ్ళ అత్త దగ్గర ఉంటున్న విషయం తెలుసుకొని కాకర్లదిబ్బ గిరిజన కాలనీలో సింహపురి వైద్య సేవా సమితి సహకారంతో జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యములో జరుగుతున్న బాలసంస్కారకేంద్రం సాయం బడి టీచర్ తిరుమలశెట్టి కుమారితో గంధల్ల చెంచమ్మను గొలగ మూడి ట్రైబల్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో చేర్చాలని, 23-06-2025 సోమవారం గొలగ మూడి తీసుకొని రావాలని చెప్పడం జరిగిందన్నారు. దుర దృష్ట వశా త్తు 20-06-2025 రాత్రి చెంచమ్మ సెల్ ఫోన్ దొంగిలించిందని మూతిపై, వంటి మీద కుటుంబీకులుకాల్చడం విషయం తెలుసుకున్న ఇందుకూరుపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో వెళ్లి నిధితులను అరెస్ట్ చేసి బాలికను ఇందుకూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ చేర్పించిన విషయం తెలుసుకున్న నెల్లూరు జిల్లా కలెక్టర్ స్పందించి ఐసిడిఎస్ అధికారులను, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను బాలిక పరిస్థితి తెలుసు కొని సరైన వైద్యం అందించేందుకు బాలికను బాలసదాన్లో చేర్చాలని ఆదేశించడం, సమయానుకూలంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులకు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు, నెల్లూరు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ క్రమములో గాయాలతో హాస్పిటల్ లో చేరిన చెంచమ్మ దుర దృష్ట వంతురాలు అనుకుంటున్న సమయములో వీ పి ఆర్ ఫౌండేషన్ అధినేతలు మరియు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి , కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇందుకూరుపేట హాస్పిటల్ నుండి మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు నగరం లోని అపోలో హాస్పిటల్ లో చేర్పించడమే కాకుండా తల్లి తండ్రులు లేని గంధల్ల చెంచమ్మ భాధ్యత తీసుకోవడంవలన చెంచమ్మ దురదృష్ట వంతురాలు కాదని, అదృష్ట వంతు రాలన్నారు గిరిజనుల పట్ల వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులకున్న ప్రేమ, దయా గుణం చెంచమ్మ పాలిట వరమైనట్లు పేర్కొన్నారు. కూటికి గుడ్డకు గూడుకి దూరంగా అనాధగా పర పంచలలో తలదాచు కుంటున్న చెంచమ్మ అదృష్టవంతురాలు అని గిరిజనులు ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మరియు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లకు యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు

# కోడూరు పంచాయతీలో పొలం పిలుస్తుంది

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్ 24



మండలంలోనికోడూరు పంచాయతీ కోడూరు 1 కోడూరు2 టు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు వ్యవసాయ శాఖ రైతులకు తమ సలహాలను సూచనలను అందించారు జిల్లా వ్యవసాయ అధికారణి జరిగినది పి సత్యవాణి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత ఆవశ్యకత జింక్ లోపల సవరణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సేంద్రియ ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు వాడి నేలను సారవంతం చేయాలని సూచించారు పిఎండిఎస్ కిట్లు అవసరమైన రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు అన్నదాతా సుఖీభవ పీఎం కిసాన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పంట బీమా గురించి అవగాహన కల్పించారుసహాయ సంచాలకులు నరసోజీరావు మాట్లాడుతూ చౌడు భూములలో తీసుకోవలసిన జాగ్రత్తలు జిప్సం వాడకం గురించి రైతులకు వివరించారు అధిక యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. యూరియా అధికంగా వాడవద్దని రైతులకు తెలిపారు. వ్యవసాయ అధికారిని శిరీష రాణి మాట్లాడుతూ పచ్చిరట్ట ఎరువులు కావలసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని పైకం చెల్లించాలని తదుపరి రైతులకు పచ్చిరొట్ట ఎరువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట ఎరువులు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డయానా శశి మరియు మత్స్యశాఖ సహాయకులు సుప్రియ గ్రామ రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# యువత జీవితాలను నాశనం చేసిన వైసిపి



## జనసేన పార్టీ విమర్శ

వెంకటాచలం స్వర్ణ సాగరం జూన్ 24

యువత జీవితాలను నాశనం చేసింది వైఎస్ఆర్సిపి అని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు విమర్శించారులి మండలం లోనిజనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారంవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

1. వైసిపి పార్టీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు యువత జీవితాలు సర్వనాశనం.
2. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువతను బానిసలను చేసింది వైసిపి పార్టీ కాదా
3. వాలంటరీ ఉద్యోగాలు అని చెప్పి 5000 బత్యం ఇచ్చి వాళ్ళ జీవితాలను ఐదు సంవత్సరాలు ఎందుకు పనికి రాకుండా చేసింది వైసిపి పార్టీ కాదా.
4. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో ఆడబిడ్డలపైన అత్యాచారాలు హత్యలు దోపిడీలు దొంగతనాలు జరిగింది వాస్తవం కాదా
5. హత్య రాజకీయాలకి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి పరిపాలనే
6. ఐదు సంవత్సరాలపాటు వైసీపీ పాలనలో కనీసం జాబు క్యాలెండర్ కూడా విడుదల చేసిన దాఖలాలు లేవు.

వైసిపి నాయకులకి రాష్ట్రంలో యువత కోసం పోరాడే హక్కు లేదు. కుటమి ప్రభుత్వం గురించి మాట్లాడే ముందు గత ఐదు సంవత్సరాలు యువతకి మీరేం చేశారో వివరణ ఇవ్వండి.

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోకి ఒక కంపెనీ కూడా రాలేదు దానికి కారణం జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కుటమితోనే సాధ్యం.

ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, పొట్లూరు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# చింతల దేవి పశుక్షత్రాన్ని సందర్శించిన పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 24

నేషనల్ కామధేనుబ్రీడింగ్ సెంటర్ ను చింతల దేవి జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ మరియు డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు మర్యదపూర్వకంగా ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభి వృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ కుమార్ కలిసి పరిశీలించారు. వారు సి ఎల్ ఎఫ్ మరియు నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్ లో పలు అంశాల గురించి చర్చించారు

# అనుమతులున్న అడ్డంకులు

## వెంచర్ - నిర్మాణాలు కూల్చివేయడం అన్యాయం

## వెంచర్ నిర్వాహకులు వీరభద్రం

స్వర్ణసాగరం డోర్నకల్ జున్ 24



డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో పంపు బావి తండా సమీపంలో సర్వేనెంబర్ 121,122 లో మూడు ఎకరాల ఆరు గంటలో నాలా కన్వర్షన్ తో డెవలప్మెంట్ పనులు మొదలుపెట్టారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ అనుమతులు పొందారు.పట్టణ అభివృద్ధి కుంటుపడిన తరుణంలో వెంచర్ డెవలప్మెంట్ తో జనసాంద్రత పెరుగుతుందనే అంతా అనుకున్నారు.రోడ్ల నిర్మాణం చరవేగంగా జరుగుతున్న తరుణంలో మున్సిపల్ అధికారి అడ్డగిస్తున్నట్లు నిర్వాహకులు వీరభద్రం తెలిపారు. సరైన అనుమతులు లేవని రెండు లక్షలు లంచం ఇస్తే అన్ని అనుమతులు అవుతాయని వేధింపులకు గురి చేస్తున్నట్లు వాపోయారు. వాట్సప్ ఆన్ లైన్ కాల్ ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపాడు. మధ్యవర్తిగా ఓ ప్రైవేట్ ప్లానర్ చరవాని ద్వారా మాట్లాడుతున్నట్లు తెలిపారు. లంచాల వేధింపులు తాళలేక అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇంతలో మంగళవారం ఉదయం నిర్మాణంలో ఉన్న రోడ్లను అధికారి ధ్వంసం చేసినట్లు వాపోయారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్ను ఆశ్రయించినట్లు వీరభద్రం తెలిపారు.

# మామిడికాయల గిట్టుబాటు ధర ధర్నాకు తరలి వెళ్ళిన వైసిపి నాయకులు



ఐరాల, జూన్ 24 స్వర్ణ సాగరం

మామిడికాయల గిట్టుబాటు ధర ధర్నాకు తరలి వెళ్ళిన వైసిపి నాయకులు. ఐరాల మంగళవారం బంగారుపాలెంలో పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ నిర్వహించిన రైతులకు మామిడికాయల గిట్టుబాటు ధరకు మద్దతుగా బంగారుపాలెంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తరలి వెళ్లారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# గొలగమూడి గురుకుల పాఠశాలలో గిరిజన బాలికలు



వెంకటాచలం స్వర్ణ సాగరం జూన్ 24

మండలంలోని గొలగమూడి గురుకుల పాఠశాలలో నెల్లూరు యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు తోడ్పాటుతో గిరిజన బాలికలు ఈ గా శ్రీలక్ష్మి పులి సంగీత లు విద్యా నిమిత్తం పాఠశాలలో చేరారు. తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి తమకు విద్య పట్ల అవగాహన కల్పించిన పొట్లూరి శ్రీనివాసులకు

ధన్యవాదాలు తెలిపారు బాలికలతో పాటు యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు బాలికల తల్లిదండ్రులు సేవాభిమాని అన్నం భవనమ్మ తదితరులున్నారు

# జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రహణ మొర్రి బాలబాలికలకు ఉచిత చికిత్సలు గిరిజన నేత పొట్లూరి



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 24

గ్రహణ మొర్రితో పెదిమలు చీలి ఉన్న బాల బాలికలకు అందరికీ నెల్లూరుజయభారత్ హాస్పిటల్ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేసి వైద్య సేవలు అందిస్తారని గిరిజన నేత పొట్లూరి శ్రీనివాసులు తెలిపారు .ఈ క్రింద పేర్కొన్న అడ్రస్సును సంప్రదించాలన్నారు ,గురు ప్రసాద్ .,జనరల్ మేనేజర్ .,,970 3 4 4 1 1 44 పొట్లూరి శ్రీనివాసులు ,,.8 9 1 939 7758

# “ప్రశాంతమ్మ పక్కనుండగా” ‘చెంచమ్మా “‘ధైర్యంగా ఉండమ్మా”



## ఎమ్మెల్యే వీర విధేయుడు దొడ్ల

ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూన్ 24

మండలంలోని కుడితి పాలెం కాకర్ల దిబ్బ కాలనీలో అభం శుభం తెలియని గందళ్ళ చెంచమ్మ పై కుటుంబీకులు కర్కశంగా కాల్చి వాతలు పెట్టడంతో చికిత్స నిమిత్తం ఎంపీ ఎమ్మెల్యే చొరవతో అపోలో వైద్యశాలలో చేర్పించడం జరిగింది.కుడితిపాలెం టిడిపి యువ నేత ఎమ్మెల్యేకు వీర విధేయుడు మల్లికార్జున వైద్యశాలకు వెళ్లి చెంచమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని బాలికకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తోడు నీడ ఉండగా దిగులు పడవద్దని మనోధైర్యం కల్పించారు. వైద్యశాలలో చెంచమ్మ ను పరామర్శించిన వారిలో కుడితిపాలెం ఇంచార్జ్ విఆర్ఓ హరి టిడిపి నాయకులు స్థానికులు ఉన్నారు

# కాణిపాకం స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

కాణిపాకం జూన్ 24 స్వర్ణ సాగరం



స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం వారు నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి విరాళం 1,00,116 రూపాయలు, దాత గుండాల్ రెడ్డి , తిరుపతి వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# కంచెర్ల రామయ్యకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళి



**ఐరాల జూన్ 24**

ఐరాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ తండ్రి గారు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ కంచెర్ల రామయ్య ,(ఈనాడు రామయ్య) మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంచెర్ల రామయ్య చిత్రపటానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పుష్పాంజలి ఘటించారు. తరువాత ఎమ్మెల్సీ శ్రీకాంత్ ని వ్యక్తిగతంగా పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుడుగా, విద్యావేత్తగా రామయ్య వివిధ రంగాలకు అందించిన సేవలను స్మరించుకుంటూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచెర్ల రామయ్య మరణం ఎంతో బాధాకరం, ఆయన లేని లోటు పార్టీకి, వారి కుటుంబానికి తీర్చ లేనిది అని అన్నారు. జర్నలిస్టుగా, విద్యావేత్తగా ప్రజా సమస్యల పరిష్కారంకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని తెలిపారు. సమాజానికి అంకితభావంతో పని చేసిన ఆయన, తెలుగు జర్నలిజంకు నిలువెత్తు స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, నాయకులు దేవాజీ, ధరణీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పని భారంపై ఆవేదన - ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి



**స్వర్ణ సాగరం ఏర్పేడు:-**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రేషనలైజేషన్ ద్వారా అధిక పనిభారం, ప్రమోషన్ ఛానల్స్ లేకపోవడం, బదిలీలపై స్పష్టత లేకపోవడంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి డా. జి. సౌభాగ్యం గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు – “ఒకే వ్యక్తి ద్వారా రెండు లేదా మూడు సచివాలయాల పనులు చేయడం అన్యాయమనీ, ఇది ఆర్టికల్ 14కు వ్యతిరేకం” అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి




**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ను ఏరియా హాస్పిటల్ కి పంపించి ఆయన శరవానిలో మాట్లాడుతూ.. ఉన్నతాధి కారులకు సూచనలు ఇస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఆయన స్వయంగా వీడియో కాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినిని అడిగి ఆరోగ్య పరిస్థితులను తెలుసు కున్నారు. అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డును వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# షాలెంరాజును తూలనాడటం ఆపండి

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**




పాస్టర్ షాలెంరాజును తూలనాడటం ఆపాలని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాస్టర్ షాలెంరాజు మహిళల అలంకారంపై చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారనీ, వాటికి అడ్డుకట్ట వేయాలని కోరారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాస్టర్ షాలెంరాజు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యులకు సుపరిచితులని పాస్టర్ సుందరాజు గుర్తు చేశారు. ఆయన ఏనాడూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. అయినా ఆయన మహిళల అలంకారంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్ చేస్తున్నారని వాపోయారు. గత 12 సంవత్సరాలుగా దేశంలోని క్రైస్తవులపై మతపరమైన దాడులు జరుగుతుంటే మేధావులెవరూ నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో ఓ క్రిస్టియన్ మహిళను వివస్త్రను చేసి అందరూ చూస్తుండగానే మర్మాయవాలు కోసి హతమారిస్తే ఈ మేధావులు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. క్రైస్తవులంతా మంచి, చెడుల మధ్య భక్తిని మాత్రమే బోధిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీ లోగా షాలెంరాజుపై దూషణలు ఆపకుంటే క్రైస్తవులంతా దశల వారి నిరసనలకు దిగుతారని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పాస్టర్లు జీవమని, ఆంబ్రోస్, రవి డాని తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోండి..?

## -టోకెన్ల వ్యవహారంలో-బ్రోకర్ల వ్యవస్థను అడ్డుకోండని..

## జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం..

## -కాంగ్రెస్ ఇంచార్జ్ డి రమేష్ బాబు

**చిత్తూరు ( శ్రీరంగరాజపురం): స్వర్ణ సాగరం (జూన్ 24)**

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జైన్, ఏ బి సి, వెబ్ బై నేచర్ జ్యూస్ ఫ్యాక్టరీలో భారీ అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని అడ్డుకొని చర్యలు తీసుకుంటే నిజమైన పేద రైతులకి లబ్ధి చేకూరి, వారి ముఖాల్లో సంతోషం వచ్చేటట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డి రమేష్ బాబు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరికి వినత పత్రం సమర్పించారు. మంగళవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ను కలిసి మామిడి రైతుల అవస్థలపై ఒక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ బ్రోకర్లు జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో కుమ్మక్కై టోకెన్ దగ్గర నుంచి అన్లోడ్ వరకు భారీ స్థాయిలో అవినీతితో కూడిన వ్యాపారం జరిగిందని, అలాగే అన్ని ఫ్యాక్టరీ సామర్థ్యానికి తగ్గట్టుగా మామిడిని కొలుగోలు చేస్తే , ఈ రద్దీని తగ్గించి ప్రతీ రైతు కూడా వారు పండించిన మామిడి ని సరఫరా చేయుటుంటకు వీలుంటుందని జాయింట్ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కలెక్టర్ స్పందిస్తూ అన్నారు వద్ద గల ఏబీసీ జ్యూస్ ఫ్యాక్టరీలో తక్షణమే ప్రభుత్వ సిబ్బంది ద్వారా 80% టోకెన్ సిస్టం, అలాగే ఫ్యాక్టరీ యాజమాన్యం ద్వారా 20% టోకెన్ సిస్టం అమలు చేయుటకు తక్షణం ఫ్యాక్టరీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తానని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు చేపడతానన్నారు. మామిడి రైతుల కష్టాలను గుర్తించి, రైతులతో మాట్లాడి ప్రతి మామిడి రైతుకు న్యాయం చేకూర్తానని హామీ ఇచ్చారు. ఇకపై బ్రోకర్లు వ్యవస్థ పునరావృతం కాకుండా ప్రభుత్వం సిబ్బంది ద్వారా టోకెన్ల పద్ధతిని అమలు చేస్తానని జాయింట్ కలెక్టర్ తెలిపారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రమేష్ బాబు జాయింట్ కలెక్టర్ విద్యా దరిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# కాణిపాక ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీ ఈవో





**కాణిపాకం జూన్ 24 స్వర్ణ సాగరం**

కాణిపాకం పరిసర ప్రాంతాల్లో ఆలయ ఈవో విస్తృత తనిఖీ లు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ , దేవస్థానం నందు ఆకస్మిత తనిఖీలు నిర్వహించడం జరిగింది, నిత్య అన్నదానం, లడ్డుపోటు, పడితరం స్టోర్, నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనం, మరుగుదొడ్లు తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు రవీంద్రబాబు, ధనంజయ, హరి మాధవరెడ్డి, ప్రసాద్, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు



## వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైత

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 24**

స్విమ్స్ ఆధ్వర్యంలో వరదయ్యపాళెం-2, మరదవాడ గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ బీడీ, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉందని వరదయ్యపాళెం వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైత తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం వరదయ్యపాళెం పిహెచ్ సి పరిధిలోని వరదయ్యపాళెం-2, మరదవాడ గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**వరదయ్యపాళెం పిహెచ్ సి పరిధిలో..**

జూన్ 26న సంతవేలూరు, కదూరు.బుచ్చినాయుడు కండ్రిగ పిహెచ్ సి పరిధిలో. జూన్ 27న ఆళత్తూరు, ఎన్పీ కోట.జూన్ 30న గాజుల పెళ్లూరు, పుత్తేరి.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి, జడ్పీటీసీ కె.వెంకటేశ్వర్లు,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కార్యదర్శి బసిరెడ్డి, హెచ్ఎం రమణయ్య, స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి, ఎం.నిర్మల్, వినోద్ కుమార్, పిహెచ్ ఎన్ ఎస్.శాంతి, సిహెచ్ వోలు ఎస్.కృష్ణమరాజు, కె.స్వప్న, ఏఎన్ఎంలు జి.శాంతకుమారి, కె.సునీత, మెర్సీ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 సంవత్సరాల ప్రధాని మోడీ పాలన పై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 24**



మండలం లోని కోరుటూరుపాలెం లో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన గురించి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి , స్థానిక నాయకులు రామలింగేశ్వర స్వామి, కిషోర్, మొగలయ్య, కుమారీ వంశీ మరియు తువ్వర రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకుడు ఆర్ మురళి పేద పిల్లల చదువులకు చిరు సహాయం



**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 24**

భారతీయ జనతా పార్టీ వరదయ్యపాలెం మండల ఉపాధ్యక్షుడు బి సుబ్రహ్మణ్యం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి యేసు కోరిన కోరిక మేరకు బిజెపి నాయకుడు ఆర్ మురళి (శరవణా స్వీట్స్ అండ్ బేకరీ యజమాని) కాంభాకం పంచాయతీలో ఎస్టీ కాలనీ ఎస్సీ కాలనీ రామిరెడ్డి పాలెంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 80 మంది పేద పిల్లలకు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు బలపాలు పెన్సిల్లు రబ్బర్లు షార్నర్లు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ మురళి మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ మోడీజీ చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా నా వంతు చిరు సహాయం చేయదలసి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వారు చేస్తున్న సేవలకు భద్దుడునై నా వంతు ఉడతా భక్తిగా సేవ చేస్తున్నాను. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వైసిపి ఏర్పేడు మండల అధ్యక్షులు కునాటి రమణయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



**స్వర్ణ సాగరం ఏర్పేడు :-**


ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ఏర్పేడు మండల వైసీపీ అధ్యక్షులు కూనాటిరమణ యాదవ్ ఏర్పేడు మండల సీనియర్ నాయకులు వైసీపీ యువ నాయకులు కలిసి ఏర్పేడు మండల ములోనాయకులు కలిసి సన్మాన కార్యక్రమం ఘనంగా చేయడం జరిగి ంది. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోనే వైసిపి మండల ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ ముని రత్నం రెడ్డి ఉపాధ్యక్షులుఅంజిమేడు రాజా.జనరల్ సెక్రెటరీ శ్రీమంతుల రామయ్య చారి వైసీపీ నాయకులు అయితే పల్లి గురునాథం సోషల్ మీడియా అధ్యక్షులు కేశవులు సాయి యాదవ్ జిపి యాదవ్ రావిల్ల వారి కండ్రిగ వైసీపీ నాయకులు అశోక్ . వీరాపురం దాము.పై మాల మునిశేఖర్ కందాడ.కమలాకర్ సరస్వతి కండ్రిగ వినోద్ తదితరులు కలిసి పాల్గొనడం జరిగింది.


# పల్లాం పంచాయితీలో సక్రమముగా 'యూరియా' పంపిణీ

## విచారణ సందర్భంగా వాస్తవాలను స్పష్టం చేసిన గ్రామస్తులు

ఏర్పేడు స్వర్ణ సాగరం జూన్ 24

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం లోని పల్లాం గ్రామపంచాయతీకి ఆర్ బి కేల ద్వారా జూన్ 4 తేదీ 26వ తేదీన రాయితీపై సరఫరా చేసిన ఎరువులు సక్రమంగా నిర్ణయించిన ధర మేరకు రైతులకు అందినట్లు విచారణ నిమిత్తం మంగళవారం వచ్చిన వ్యవసాయఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రకారం2025 ఖరీఫ్ సాగు కోసంరైతు భరోసా కేంద్రాలకు జూన్ 21, 24 తేదీలలో మొదట 300 తర్వాత 450 యూరియా బస్తాలు పంచాయతీకి సరఫరా చేసిన 450 బస్తాలు రైతులకు రూ 266.50ప్రకారం రైతులు తీసుకున్నామని ఇందులో ఎలాంటి పొరపాటు లేదని విచారణ అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ





యూరియా ఎరువుల పంపిణీ

పత్రికలలో యూరియా అమ్మకంపై"రాయితీ ఎరువులతో వ్యాపారం"కథనం రావడంతో తిరుపతి జిల్లాకు సంబంధించిన వ్యవసాయ సహాయ సంచాలకులు మండల స్థాయి అధికారులు వాస్తవ విచారణకు రావడం



జరిగింది..అయితే స్థానిక రైతులు సర్పంచ్ ఆధ్వర్యంలోపత్రికల్లో వచ్చిన వార్తలను ఖండిస్తూ లిఖితపూర్వకంగా తమకు యూరియా సక్రమంగా అందిందని తెలిపారు. తమ గ్రామానికి ఇంకా 450 బస్తాలు యూరియా అవసరమని అదే విధంగా జనుము జీలగా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రైతుల సంజాయిషీ తీసుకోవడంతో ఈ వివాదం కు తెరపడింది.

# హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన అంజూరు తారక శ్రీనివాసులు



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి బీసీ బాలుర హాస్టల్లో 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురయ్యారు.మంగళవారం యథావిధిగా హాస్టల్లో టిఫిన్ చేసి పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు వీరిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వైయస్సార్సీపి బీసీ నాయకుడు వడ్ల తాంగల్ బాలాజీ రెడ్డి చిన్నారులను పరామర్శించినారు. అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను చిన్నారులకు అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ హాస్టల్ పిల్లలుకి ఫుడ్ పాయిజన్ కావడంతో 16 మంది హాస్పిటల్ చేర్చడం జరిగింది అయితే అదృష్టవశాత్తు పిల్లలకు అందరికీ కూడా ఎటువంటి ఇబ్బంది రాకుండా వెంటనే డాక్టర్స్ అందరూ కూడా సమన్వయం చేసుకున్నారు కాబట్టి ఇటువంటి ప్రమాదం జరగలేదు డాక్టర్లకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. అయితే హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నాడు ఇప్పుడు కూడా ఆ విధంగా కాకుండా పిల్లలు యొక్క భవిష్యత్తు పిల్లలు యొక్క బాగోగులు చూడాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ ది అయితే ఆ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు ఉదయం అల్పాహారం అందించే ఇడ్లీ పిండిని పరిశీలించకుండా చిన్నారులకు అందజేశారు హాస్టల్ వార్డెన్ ప్రతిరోజు పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలచిన తర్వాతనే పిల్లలకు అందజేయాలి.హాస్టల్ వార్డెన్ వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాను. ఈ సంఘటన గురించి స్పందించిన డిఎంహెచ్వో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఆర్టిఓ వచ్చినారు వారు అందరీ రాక మంచి పరిణామమే.ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అధికారులు దృష్టి పెట్టాల్సిందిగా అధికారులకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి విజయ్ శేఖర్, పెరుమాళ్ చౌదరి మరియు విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్





## హాస్టల్ వార్డెన్ నుసస్పెండ్ చేయాలి ఏఐవైఎఫ్ పిడిఎస్ యు ఏఐఎస్ఎఫ్ డిమాండ్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి. పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జాకీర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మును చందు మాట్లా డుతూ..శ్రీకాళహస్తి పట్టణంలో బీసీ బాలుర వసతి గృహం సంస్కృత పాఠశాల లో విద్యార్థులు 65 మంది పైబడి హాస్టల్లో చదువుకుంటున్నారు ఇన్చార్జిగా ఉన్న హాస్టల్ వార్డెన్ మంగళవారం మెనూ ప్రకారం పెట్టవలసిన ఇడ్లీ పిండిను శుక్రవారం రోజు నాడు ఆడించుకొని హాస్టల్లో నిలవంచినారు. మంగళవారం విద్యార్థులకు పెట్టగా ఇడ్లీ పులిసిపోయి ఉన్నది అనే హాస్టల్ వార్డెన్ కి చెప్పినా కూడా ఇడ్లీ బాగుంది మీరు తినండి అని విద్యార్థులను బెదిరించడంతో విద్యార్థులు ఆ ఇడ్లీ ని తినాల్సిన పరిస్థితి వచ్చింది. 16 మంది విద్యార్థులకు వాంతులు మోషన్స్ అవడంతో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని రావడం జరిగింది హాస్టల్ వార్డెన్ ఏర్పేడు రేణిగుంట శ్రీకాళహస్తి మూడు ప్రాంతాలకు వార్డెన్ గా ఉండటం వల్ల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ప్రహరిస్తున్నాడు. విద్యార్థులకు మంచి ఆహారం లేనందున ఈ సమస్య వస్తుంది వెంటనే హాస్టల్ వార్డును సస్పెండ్ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాం లేనిఎ క్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను తల్లిదండ్రుల సమీక ంరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆరోపి ం చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు శివ సాహిత్ పిడి ఎస్ యు నాయకులు సమీరా పాల్గొన్నారు




# ఊరి బడికి ఉరేయొద్దు

**విలీనంపై పెరుగుతున్న వ్యతిరేకత**

**ఏకపక్ష తీర్మాణాలకు ఎంఈవోల ఒత్తిళ్ళు**

**పలు స్కూళ్లకు తాళం వేసిన గ్రామస్తులు**

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

మోడల్ స్కూల్స్ పేరిట చంద్రబాబు సర్కార్ అమలు చేస్తున్న ప్రభుత్వ బడుల విలీన ప్రక్రియపై క్షేత్రస్థాయిలో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఊరి బడికి తమ పిల్లల్ని దూరం చేసే ఈ ప్రక్రియను ఎంత మాత్రమూ ఒప్పుకోమని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేయడంతో పాటు ఊరి బడికి ఉరి వేసేలా గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన జీవో నెం.117ను చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే దానిని తలదన్నేలా మోడల్ స్కూల్స్ పేరిట 3,4,5 తరగతులను, 6,7,8 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను మూతపడేటట్లు చేస్తోంది. శాసన మండలిలో జీవో నెం.117, 128లకు వ్యతిరేకంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తీర్మాణాలు ప్రవేశ పెట్టినా కూడా చంద్రబాబు సర్కార్ ముందుకే వెళ్తుండడంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 900 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మూత బడికి గురయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### ప్రధానోపాధ్యాయులదే బాధ్యత!

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపల ప్రభుత్వం బడుల విలీన ప్రక్రియ పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. ఆ మేరకు దూకుడును కూడా పెంచింది. విలీన ప్రక్రియ కార్యక్రమ బాధ్యతను ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులపై పెట్టారు. ఏమైనా చేసుకోండి.

### .బుజ్జగించండి..బ్రతిమలాడండి..

అంతిమంగా తల్లిదండ్రులను ఒప్పించి విలీనానికి అనుకూలంగా తీర్మాణాలు చేసి పంపాలంటూ ఎంఈఓలు హుకూం జారీ చేస్తున్న పరిస్థితి. ఆ మేరకు జిల్లా పరిధిలో విలీన ప్రక్రియ జాబితాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధిత ఎంఈఓల నుంచి ఎస్ఎంసి తీర్మాణ ప్రతులు వెళ్లడం గమనార్హం.

### ఎస్సీ, ఎస్టీలు చదువుకు దూరం

చంద్రబాబు సర్కారు అమలు చేస్తున్న పాఠశాలల విలీన ప్రక్రియ కారణంగా ఎస్సీ, ఎస్టీలు చదువుకు దూరం కానున్నారు. గిరిజన కాలనీలు, దళిత వాడలు ఊరికి దూరంగా ఉండే నేపథ్యంలో ఎక్కడో ఉన్న ఉన్నత పాఠశాలలకు పేద పిల్లలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక శాతం ఎస్సీ, ఎస్టీలే ఉన్న నేపథ్యంలో విలీన ప్రక్రియ కారణంగా వారంతా ఉన్నత చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీ సమావేశాలు సందర్భంగా పాఠశాల విలీన ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఊరి బడికి ఉరేయాలని చూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేస్తున్నారు. అలాకాదని ముందుకెళ్తామంటే పిల్లల్ని బడికి కూడా పంపమని హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల నుంచి మద్దతు లభిస్తుండడంతో విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా ఎంఈఓ కార్యాలయాలకు తీర్మాణాలు వెళుతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడుపల్లి ఎంపీయుపి స్కూల్ విద్యార్థులను గురుకులపాలెం ఎంపీపీ స్కూల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎంసి కమిటీ సభ్యులు తీర్మానించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులను నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్సవాలు ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తే తమ పిల్లల్ని బడికి పంపమంటూ శనివారం తల్లిదండ్రులు ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందించారు. అదేవిధంగా బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో కాటూరు తదితర గ్రామాల్లో పాఠశాలల వీణ ప్రక్రియకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల విలీనానికి వ్యతిరేకంగా ప్రక్రియపై ఇప్పటికే ప్రజా సంఘాల ఐక్యవేదిక పోరు బాట పట్టారు.

### తొట్టంబేడులో పలు స్కూల్ లకు తాళం ధర్నా చేసిన గ్రామస్తులు

తొట్టంబేడు మండలంలోని శివనాథపురం, చిన్న సింగమల, గ్రామాల పాఠశాలకు గ్రామస్తుల తాళం వేసి ధర్నాకు దిగారు ఉపాధ్యాయుల సైతం బయటకు నెట్టేసి ధర్నా చేశారు. మా ఊరికి మా బడే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ మా ఊరు నుండి మా బడిని పంపించేందుకు మేము ఒప్పుకునేది లేదని ఉన్నతాధికారులకు అర్జీలు అందించారు. పట్టించుకోకపోగా ధర్నాకు దిగారు శివనాథపురం గ్రామం నుంచి రామచంద్రపురం గ్రామానికి మా బడిని మర్చితే నాలుగు కిలోమీటర్లు మేమెలా నడిచి వెళ్ళలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్న సింగమల గ్రామంలో నుంచి బడిని గురుకుల పాలెం గ్రామంలో ఉన్న పాఠశాలలో విలీనం చేయడంపై గ్రామస్తులు ప్రభుత్వపై విరుచుకుపడ్డారు. మా బడిని మా ఊరి నుంచి పంపించేది లేదని విద్యార్థుల తల్లులు ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఈ నేపథ్యంలో చంద్రబాబు సర్కారు ముందుకే వెళ్తుందా, లేకుంటే వెనక్కి తగ్గుతుందా చూడాలి మరి.





## బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు తో కలిసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించి సంబంధిత అధికారులు వైద్యులతో సంప్రదించి విద్యార్థులకు మెరుగైన వైద్య%శ్% అందించాలని దీనికి కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే విష ఆహారం పిల్లలకు పెట్టడం జరిగిందని, ఇటువంటి నిర్లక్ష్యం ధోరణిని వీడాలని తెలియజేశారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ భవిష్యత్తు వారేనని, విద్యార్థులపై అధికారుల వైఖరి ఖండించదగినదని దీనికి కారుకులైనటువంటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీముల్లా, గురుమూర్తి, దేవదానం, దాసరి రత్నం, మురళి, బాబు, సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నవీన్, చందు, శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కి స్వాగతం పలికిన- కోలా ఆనంద్



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన పటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్ కి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వారికి శేషవస్త్రం కప్పి వేద ఆశీర్వచనంతో పాటు వాయు లింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, చెందు, డిల్లీ, నాని, సిద్ధూ, గిరిధర్ సాయి, రమేష్, ఆలయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం మండలంలో టిడిపి నాయకులు ఆశావాదులు



స్వర్ణ సాగరం నాగలాపురం జూన్ 24:

నాగలాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ఎస్సీలకు ఒక అవకాశం ఇవ్వాలని క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్ కోరారు.ఈ సందర్భంగా ఎండీ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కొరకు పార్టీ గుర్తించి రెండు సార్లు ఉత్తమ అవార్డు అందించారని,అదేవిధంగా నియోజకవర్గంలో దళిత నాయకులను మండల అధ్యక్షులుగా పనికిరారా ఇప్పటికైనా దళితులను గుర్తించి మండల అధ్యక్షుడు పదవికి అందరూ సహకరించాలని కోరారు.ఇదే సందర్భంగా పట్టణంలో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసినా నాగరాజు మాట్లాడుతూ నాకు తెలిసిన రోజు నుండి 20 సంవత్సరాలుగా తెలుగుదేశం జెండా మూసుకొని జై చంద్రబాబు నాయుడు జై తెలుగుదేశం అనే మాటమీద నీతి నిజాయితీగా కష్టపడుతున్నాను మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా నాగలాపురం మండలంలో కష్టపడిన ప్రతి కార్యకర్తలకు న్యాయం చేయండి.

## పండుగల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పదేళ్ల తర్వాత పేదల కళ్ళలో ఆనందం

సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,కు కృతజ్ఞతలు

కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఫరీద్

స్వర్ణసాగరం డోర్నకల్ జున్ 24



రాష్ట్రంలో పదేళ్ల తర్వాత పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నానని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలను ఒక ఇంటి వాళ్లను చేయాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు

# బంగారుపాళ్యం మండలంలోని వాహనాలపై ప్రెస్ పోలీస్ ఆర్మీ స్టిక్కర్ ల పై స్పెషల్ డ్రైవ్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 24

బంగారుపాళ్యం మండల కేంద్రం లో కొందరు వారికీ సంబంధం లేకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ మరియు అర్టీవో అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్ గారి అదేశాల మేరకు ఈ దినం బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు మరియు సిబ్బందితో కలసి స్థానిక మండల కేంద్రం లోని బస్సు స్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ చేసి ప్రెస్, పోలీస్,ఆర్మీ మరియు ఆర్టీవో స్టికర్స్ వేసుకొన్న సంభంధం లేని వ్యక్తుల వాహనాలను గుర్తించి

వాటిపై స్టికర్ లను చేరిపివేసి

పై వాహనాల MV యాక్ట్ చట్టం ప్రకారం సుమారు 10 వాహనాలకి కు 2000 రూపాయలు వరకు జరిమానా విధించడం జరిగిందని పై విధంగా ఎవరైనా 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేక మని సంబంధం లేని వారు స్టిక్కర్లను వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని



బంగారుపాళ్యం మండలంలోని వాహనాలపై ప్రెస్ పోలీస్ ఆర్మీ స్టిక్కర్ ల పై స్పెషల్ డ్రైవ్

సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు

కత్తి. శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ బంగారుపాళ్యం పిఎస్

బంగారుపాళ్యం మండల కేంద్రం లో కొందరు వారికీ సంబంధం లేకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ మరియు అర్టీవో అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్ గారి అదేశాల మేరకు ఈ దినం బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు మరియు సిబ్బందితో కలసి స్థానిక మండల కేంద్రం లోని బస్సు స్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ చేసి ప్రెస్, పోలీస్,ఆర్మీ మరియు ఆర్టీవో స్టికర్స్ వేసుకొన్న సంభంధం లేని వ్యక్తుల వాహనాలను గుర్తించి

వాటిపై స్టికర్ లను చేరిపివేసి

పై వాహనాల MV యాక్ట్ చట్టం ప్రకారం సుమారు 10 వాహనాలకి కు 2000 రూపాయలు వరకు జరిమానా విధించడం జరిగిందని పై విధంగా ఎవరైనా 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని చెప్పడం జరిగింది

## అమ్మ ఆశ్రమంలో అన్నదానం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాళెంకు చెందిన ఆదూరి బాలాజీరెడ్డి జన్మదినం పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి ఆదేశాల మేరకు సాంబయ్యపాలెం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శివనాథపురం లోని అమ్మ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఆదూరి బాలాజీ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. కాగా అన్నదానం చేయించిన కలవగుంట భరత్ రెడ్డిని అమ్మఆశ్రమ నిర్వాహకులు, ఆశ్రమంలో ఉన్న వారు అభినందించడంతో పాటు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భారత్ యువసేన సభ్యులు ,బాలాజీ రెడ్డి కుటుంబ సభ్యులు మిత్రబృందం పాల్గొన్నారు..

## డా. హెర్మన్ గ్మైనర్ 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ




స్వర్ణ సాగరం ఏర్పేడు:

ఎస్ ఓ ఎస్ బాలల గ్రామం, తిరుపతి లో ఈరోజు ఎస్ ఓ ఎస్ వ్యవస్థాపకులు డా. హెర్మన్ గ్మైనర్ 106వ జయంతిని పురస్కరించుకుని ఎస్ ఓ ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఐటి తిరుపతి రిజిస్ట్రార్ డా. కె.పి. కృష్ణ కుమార్ మాట్లాడుతూ, "ఎస్ ఓ ఎస్ సంస్థ బాలల సంక్షేమం, విద్యా అభివృద్ధి, కుటుంబ బలోపేతం రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో విద్యా సంస్థలు భాగస్వాములవ్వాలన్నదే నా ఆకాంక్ష" అని తెలిపారు.ఈ సందర్భంగా అతిథులుగా హాజరైనవారు ఏర్పేడు తహసీల్దార్ యం. భార్గవ మానవతా సంగం చైర్మన్, రవికుమార్ , రోటరీ క్లబ్ తిరుపతి చైర్మన్, పరేష్ బయ్దుకర్ , ఎస్ ఓ ఎస్ బాలల గ్రామం డైరెక్టర్, తిరుపతి

పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు, డా. గ్మైనర్ జీవితం పై కథనాలు, అలాగే ప్రేమ, భద్రత, గౌరవం వంటి ఎస్ ఓ ఎస్ విలువలను ప్రతిబింబించే కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విలేజ్ డైరెక్టర్ శ్రీ పరేష్ బయ్దుకర్ స్వాగతభాషణంలో మాట్లాడుతూ, "ఎస్ ఓ ఎస్ సంస్థ 1964లో భారత్‌లో ప్రారంభమై వేలాది పిల్లలకు కుటుంబ సమాన సంరక్షణను అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసింది" అని వివరించారు.అతిథులు పిల్లల ప్రతిభను అభినందిస్తూ, సేవకులు మరియు తల్లులు అంకితభావంతో అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ వేడుక డా. హెర్మన్ గ్మైనర్ దృక్పథాన్ని కొనసాగిస్తూ, శ్రద్ధా సమర్పణతో ముగిసింది.

## ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణానికి సహకరించాలి



మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24

ఆక్రమాలను తొలగించి రోడ్డును విశాలంగా నిర్మించుకొని పట్టణాన్ని అభివృద్ధి చేయుటకు పట్టణ ప్రజలు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.కనిగిరి పట్టణంలోని మంగలి మాన్యంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆక్రమణలు అడ్డుగా ఉండడంతో స్థానికులతో ఆయన చర్చించారు.15వ ఆర్థిక సంఘం నిధులతో మంగలి మాన్యంలో సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. సీసీ రోడ్డు వల్ల ఉపయోగాలను స్థానికులకు వివరించి,ఆక్రమణలు తొలగిస్తే,రోడ్డు విశాలంగా నిర్మించేందుకు అవకాశం ఉంటుందని,తద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారి నిర్మాణం చేపట్టవచ్చన్నారు.మంగలి మన్యం అభివృద్ధి కి చర్యలు తీసుకుంటున్నామని, స్థానికులు కూడా తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవరావు,వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్ పాల్గొన్నారు

## మామిడి రైతులకు కనీస మద్దతు ధరను అమలు చేయాలని ధర్నా



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 24

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మామిడి మార్కెట్ యార్డ్ వద్ద పూతలపట్టు నియోజకవర్గం వైకాపా ఇంచార్జి డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మామిడి రైతులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మామిడి పంటకు ఎంత ప్రసిద్ధి చెందిందని అలాంటి మామిడి పంట దిగుమతి సమయం లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కనీస మద్దతు ధర 12 రూపాయలగా ప్రకటించిన ఫ్యాక్టరీ యాజమానులు ర్యాంపులవాళ్ళు కిలో మామిడి 2 రూపాయలకే కొంటూ రైతులు కడుపు కొడుతున్నారని చంద్రబాబు నాయుడు కు అమరావతి రైతులు మాత్రమే రైతులుగా కనిపిస్తున్నారని చంద్రబాబు వస్తే రైతులకు శాపం అని చంద్రబాబు రైతుల పట్ల శత్రువని ఒక చాక్లేట్ కొంటె 5 రూపాయలు మనం చెల్లి స్తున్నామని తోతపురి కిలో రెండు రూపాయలకు ఫ్యాక్టరీ వారు కొంటున్నారని ప్రభుత్వం ప్రకటించిన విదంగా మామిడి గిట్టుబాటు ధర 12 రూపాయలు కు కొనాలని లేకపోతే మామిడి రైతులకు ఆత్మ హత్యలు శరణమని అన్నారుఇకనైనా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు ఈ ధర్నా కార్యక్రమం లో పూతలపట్టు,ఐరాల, తవణంపల్లి,యాదమరి, బంగారుపాళ్యం మండలం లోని మామిడి రైతులు పాల్గొన్నారు

# రాబోయే సీజనల్ వ్యాదులపై పారిశుద్యం పట్ల ముందస్తు చర్యలు

### శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24**

రాబోవు వర్షకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాదులు ప్రభలకుండా పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని బోయపాలెం శంఖవరం చింతల పాలెం ప్రాంతాలాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా కనిగిరి పట్టణంలో పారిశుధ్య కార్మికులుచే ప్రత్యేక పారిశుధ్యం చేయడం జరుగుతుంది.కనిగిరి పట్టణంలో పట్టణ ప్రజలు తమ ఇండ్లను,పరిసర ప్రాంతాలను,ఖాళీ ప్రదేశాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాళన్నారు.తమ ఇండ్ల పైన లేదా ఇండ్లలో ఉండే పనికిరాని,వస్తువులు కూలర్లు, టైర్లు,ఫ్రీజ్ లు,కొబ్బరి బొండాల చిప్పలు,లేకుండా తీసివేయాలన్నారు. మరియు పూల తొట్లల్లో ఎక్కువ నీరు నిల్వ లేకుండా ఉంచాలి.తమ ఇండ్లలోని చెత్తని మురికి కాలువల్లో లేదా ఇంటి చుట్టుప్రక్కల ఖాళీ ప్రదేశాలలో వేయడం వలన




మురికి కాలువల్లో చెత్త అడ్డుపడి మురికి నీరు ఎటుకదలక ఆగిపోవడం వలన దోమల ఉత్పత్తి అవుతాయి.తద్వారా విష జ్వరాలైన డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశముందన్నారు. కావున పట్టణంలో ఎక్కడైనా పారిశు



ధ్య సమస్య ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే మున్సిపల్ కార్మికులచే శుభ్రం చేయించడం జరుగుతుంది.

పారిశుధ్య కార్మికులు తమ ఇండ్ల వద్దకు చెత్త సేకరణకు వచ్చినప్పుడు వారికీ సహకరించి కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎ పి ఎస్ ఆర్ టి సి





**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24**

ఆటోలలో గాని ఇతర వాహనాల్లో గాని పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ అన్నారు.కనిగిరి ప్రాంతంలో మంగళవారం కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం నేతృత్వంలో ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు.సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు.రహదారుల పైన తరచు వాహన తనిఖీలు జరుగుతాయని ప్రయాణ సమయాలలో వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.హెల్మెట్ ధరించనివారికి, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారికి ప్రమాదలపై అవగాహన కలిగించారు.కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది,ఎ పి ఎస్ ఆర్ టి సి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు చలో వరంగల్ ను విజయవంతం చేయండి



**స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 24**

ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖ నీజసంపదను కార్పొరేట్ సంస్థలకు. బౌలజాతి హై కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు. విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్. సిక్స్త్ షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు.అడవుల పై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం. చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు. సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణ లు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారు.ప్రశ్నిస్తున్న వారిని అడ్డుపడుతున్న ఆదివాసులను అమానుషంగా హత్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస పౌర.ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరిక లు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ దేశంలో ఉన్న దోపిడీ.పీడన. అణిచివేత పేదరికం. అసమానతలు లేని నవ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న దేశభక్తు లైన నక్సలైట్ల ను వారికి సహకరిస్తున్న ఆదివాసులను అమానుషంగా అంతం చేసే అనాగరిక చర్యలను. ప్రజలు. ప్రజాస్వామిక వాదులు .పౌర .ప్రజాస్వామ్య హక్కులను కాపాడే వారందరూ గమనిస్తున్నారని అన్నారు.నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆర్.ఎస్.ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని.ఆదివాసుల పై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ పార్టీ శ్రేణులకు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది.

# అన్యాక్రాంతమైన దేవాలయ భూములపై చర్యలు తీసుకోవాలి...

### ఈవో శ్రీగిరిరాజు నరసింహ బాబు

### కనిగిరి తహశీల్దార్ తో సమావేశమైన దేవాదాయ శాఖ ప్రతినిధులు బృందం

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24**





కనిగిరి హనుమంతుని పాడు మండలంలోని దేవాదాయ ధర్మదాయ శాఖకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమైన వాటిని రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని దేవాదాయ శాఖ పేరు మీద ఆ భూములను ఆన్లైన్ నమోదు చేయాలని కనిగిరి తహశీల్దార్ రవి శంకర్ హనుమంతుని పాడు తాహసిల్దార్ లను కలిసి కనిగిరి ఈవో శ్రీ గిరి రాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో ఈవో ల ప్రతినిధిల బృందం ఈదుల చెన్నకేశవరెడ్డి, శివశంకర్, శ్రీనివాస్ బాబు, కొండారెడ్డి లు మంగళవారం కలిసి దేవాదా య శాఖ భూముల వివరాలను రెవిన్యూ అధికారులకు అందజేశారు.దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు కొన్ని అన్యాక్రాంతమయ్యాయి. వాటిని విచారణ నిర్వహించి తగు చర్యలు చేపట్టాలని, దేవాలయ భూములు దేవాదాయ శాఖ పేరు మీద ఆన్లైన్లో నమోదు చేయాలని దేవాదాయ శాఖ అధికారులు కనిగిరి తాహసిల్దార్ ను కోరారు.దేవాదాయ శాఖ అధికారులు ఇచ్చిన సర్వే నెంబర్లను పరిశీలించి తగు చర్యలు చేపడతామని కనిగిరి తాహసిల్దార్ రవిశంకర్ వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యడవల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, బ్రాహ్మణ సంఘ రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ బ్రాహ్మణ సంఘ నాయకులు సాధు చలపతిరావు,పూజారులు రావినూతల రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైవీ సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి దద్దాల



**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24**

వైయస్ఆర్ సీపీ పార్లమెంట్ సభ్యులు,టీటీడీ మాజీ ఛైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు, వైవీ సుబ్బారెడ్డిని తాడేపల్లి ఆయన నివాసంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛంతొ సత్కారించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల గురించి ఇరువురు పలు విషయాలు చర్చించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వెంట వైయస్ఆర్ సీపీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు,జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,రాష్ట్ర వాలంటీర్ విభాగం జనరల్ సెక్రటరీ ఆవుల భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి మరియు బోడే కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగులు నిరసన




**వి.కోట స్వర్ణ సాగరం జూన్ 24:**

చిత్తూరు జిల్లా వి కోట మండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండల సచివాలయ ఉద్యోగులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల వార్డు, మండల సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను చేపట్టింది. ప్రభుత్వం నిబంధనలలో భాగంగా జీవో నెంబర్ 5 ప్రకారం సొంత మండలాలలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయట మండలాలకు బదిలీ కావాలని సూచించింది. దీనికి నిరసనగా మండలం పరిధిలోని సచివాలయ సిబ్బంది స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో సొంత మండలంలో వేరే గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న తమను బయట మండలాలకు బదిలీ చేస్తే కుటుంబ పోషణ భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యను సానుకూలంగా స్పందింవి సొంత మండలంలోనే వేరే గ్రామ పంచాయతీ సచివాలయులకు తమను బదిలీ చేయాలని ఈ మేరకు కలెక్టర్ కు తమ సమస్యను తెలియజేస్తూ ఎంపీడీవో ఈశ్వరన్ కు వినతిపత్రం సమర్పించారు.

# కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో తీరిన తాగునీటి కష్టాలు...

### కృతజ్ఞతలు తెలిపిన మానేగుంటపాడు, రెడ్డిపాలెం ప్రజలు

**కోవూరు, స్వర్ణ సాగరం, జూన్ 24:**



కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మరోసారి తన ప్రజాసేవా నిబద్ధతను చాటుకున్నారు. కొడవలూరు మండలంలోని రెడ్డిపాలెం, మానేగుంటపాడు గ్రామాలలో దీర్ఘకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను ఆమె చొరవతో త్వరితగతిన పరిష్కరించారు.గత కొంతకాలంగా ఈ రెండు పంచాయతీలలో ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. తమ కష్టాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. సంబంధిత అధికారులను ఆదేశించి, వెంటనే ఆయా గ్రామాలలో కొత్త మోటార్లను ఏర్పాటు చేయించి, బోర్లకు మరమ్మతులు చేయించారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టారు. గ్రామాలలోని బోర్లకు అవసరమైన మరమ్మతులు చేయించి, అధునాతన మోటార్లను బిగించారు. దీంతో ఆ గ్రామాలకు నీటి సరఫరా మెరుగుపడి, ప్రజల తాగునీటి కష్టాలు తీరాయి.తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి రెడ్డిపాలెం, మానేగుంటపాడు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల పట్ల ఆమెకున్న అంకితభావం, సమస్యల పరిష్కారం పట్ల ఆమె చూపుతున్న చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# లక్కనపల్లె వద్ద రోడ్డు ప్రమాదం ఇరువురికి గాయాలు



**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూన్ 24:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లె సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. బైరెడ్డిపల్లి మండలం బాపలనత్తం గ్రామానికి చెందిన పురుషోత్తం అనే యువకుడు స్వల్ప అస్వస్థతకు గురికాగా స్థానికులు బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

# బయో గ్యాస్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 24**

రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లతో రైతులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి అన్నారు.పీసీ పల్లి మండలం దివాకరపల్లిలో రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై ఆయన నిర్మాణ పనులు విషయమై వారితో చర్చించారు.

# రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ని కలిసిన రామసముద్రం గ్రామస్తులు

**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూన్ 24:-**



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం కైగల్ నుండి రామసముద్రం మీదుగా సనిపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు ఏడు సంవత్సరాల క్రితం జల్లిపరిచి తారు వేయడం మరిచారు నాయకులను అడిగిన ప్రతిసారి కొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని తెలియజేసేవారు ఈ విషయమై రామసముద్రం మునిపల్లి ఎం కొత్తూరు గ్రామస్తులు ఈరోజు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని సుమారు 70 మంది ప్రజలు కలిసి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆరు నెలల లోపు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపినట్లు గ్రామస్తులు తెలియజేశారు.

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న నిధి పాండే ఐ ఐ ఎస్







## కేంద్రీయ విద్యాలయ కమిషనర్ కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**కాణిపాకం జూన్ 24 స్వర్ణసాగరం**


గణనాధుని సేవలో కేంద్రీయ విద్యాలయ కమిషనర్ న్యూ ఢిల్లీ నిధి పాండే ఐ ఐ ఎస్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న కేంద్రీయ విద్యాలయ కమిషనర్, న్యూఢిల్లీ నిధి పాండే ఐ ఐ ఎస్ స్వామివారిని



దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయ, మనోజ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ కేంద్రీయ విద్యాలయ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, పాల్గొన్నారు.

స్వర్ణసాగరం






## జస్ట్ ఎంజాయ్ బాస్.. కంగారు ఎందుకు అంటున్న ముద్దుగుమ్మ

ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండటం తప్పు లేదు గానీ.. ఆ గోలలో పడి పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేయడం మరిచిపోతుంటారు హీరోయిన్లు. అవకాశాలు వస్తున్నాయి కదా అని.. అస్సలు రెస్ట్ తీసుకోరు. కానీ తాను మాత్రం ఆ టైప్ కాదంటున్నారు జాన్వీ కపూర్. లండన్ వీధుల్లో ఈ భామ రచ్చకు సోషల్ మీడియా అంతా షేక్ అయిపోతుంది. చేసిందే ఒక్క సినిమా.. కానీ తెలుగులో కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర సినిమాలో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమాలో నటిస్తున్నారు. బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ. పెద్ది సెట్స్‌పై ఉండగానే.. అల్లు అర్జున్, అట్లీ సినిమాలోనూ జాన్వీకి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. ఇందులో మృణాళ్, దీపికతో కలిసి నటించబోతున్నారు జాన్వీ. మరోవైపు హిందీలోనూ బిజీగానే ఉన్నారు ఈ భామ. కెరీర్‌లో ఇంత బిజీగా ఉన్నా.. పర్సనల్ లైఫ్ మాత్రం మిస్ అవ్వరు ఈ బ్యూటీ. తాజాగా లండన్‌లో చెల్లి ఖుషీ, బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహారియాతో కలిసి ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు జాన్వీ.కొన్నేళ్లుగా శిఖర్ పహారియాతో డేటింగ్ చేస్తున్నారు జాన్వీ. ఈ మధ్య ప్రియుడుతో కలిసి లండన్ వెళ్లారు జాన్వీ. ఈ ఇద్దరి ఫోటోలు వైరల్ అవుతున్నాయిప్పుడు. ఓవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరోవైపు పర్సనల్ లైఫ్‌కి ఇవ్వాల్సిన టైమ్ ఇస్తున్నారు జాన్వీ. ఈ బ్యాలెన్సింగ్ చాలా మంది హీరోయిన్లకు రాదు.. అందులో త్వరగానే ఆరితేరిపోయారు జాన్వీ కపూర్.

## విశ్వంభర పాటకు హీరోయిన్





విశ్వంభరలో బ్యాలన్స్ ఉన్న ఒకే ఒక్క ఐటెం సాంగ్ కు సమస్య తీరిందని లేటెస్ట్ అప్డేట్. ఏవేవో ఆప్షన్లు చూస్ చివరికి శాండల్ వుడ్ భామని లాక్ చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. తన పేరు నిష్విక నాయుడు. మనకు పరిచయం లేదు కానీ కన్నడ సినిమాలు ఫాలో అయ్యేవాళ్ళు గుర్తుపడతారు. బిచ్చగాడు శాండల్ వుడ్ రీమేక్ అమ్మ ఐ లవ్ యుతో 2018లో వచ్చిన నిష్విక ఇప్పటిదాకా తొమ్మిదికి పైగానే సినిమాలు చేసింది. గత ఏడాది శివరాజ్ కుమార్, ప్రభుదేవాల కరటక దమనకలో నటించింది. పుట్టి పెరిగింది, చదివింది అంతా బెంగళూరులోనే అయినా ఈ అమ్మాయి కుటుంబం మూలాలు తెలుగులోనే ఉన్నాయి. మరి పెద్దగా పాపులారిటీ లేని అమ్మాయిని ఎంచుకోవడం వెనుక దర్శకుడు వశిష్ఠ స్ట్రాటజీ ఏంటో అర్థం కావాలంటే సాంగ్ చూసే దాకా వెయిట్ చేయాలి. ఈ ఒక్క పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేస్తున్నాడు. ఇది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. టీమ్ దాచిపెడితే లీకైపోయింది. అయినా సరే యువి క్రియేషన్స్ సమర్థిస్తూ, ఖండిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పటికీ విపరీతమైన ఆలస్యానికి గురైన విశ్వంభర విడుదల వ్యవహారం త్వరలోనే కొలిక్కి రావోచ్చుట. అమెజాన్ ప్రైమ్ కు ఓటిటి, జీ ఛానల్ కు శాటిలైట్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది ఇంకా ఖరారుగా తెలియాల్సి ఉంది. జూలై రాదనే క్లారిటీ వచ్చేయడంతో విశ్వంభరకున్న నెక్స్ట్ ఆప్షన్ ఆగస్ట్. మొదటి రెండు వారాల్లో కింగ్ డమ్, వార్ 2, కూలీ ఉన్నాయి. చివరి వారంలో రవితేజ మాస్ జాతర ఉంది. వీటితో మెగా మూవీ తలపడటం డౌటే. మిస్ అయితే మళ్ళీ సెప్టెంబర్ కు వెళ్లాల్సి ఉంటుంది.



## అనుష్క దర్శనం ఇంకెప్పుడు

ఇంకో ఇరవై రోజుల కంటే తక్కువ వ్యవధిలో ఘాటీ విడుదల కానుంది. జూలై 11 రిలీజ్ లో ఎలాంటి మార్పు లేదని యువి క్రియేషన్స్ స్పష్టం చేస్తున్న నేపథ్యంలో అభిమానులు అలెర్ట్ అయిపోయారు. అయితే ఇటీవలే విడుదల చేసిన మొదటి లిరికల్ సాంగ్ లో అనుష్కను చూపించి చూపించకుండా కేవలం రెండు షాట్లకు పరిమితం చేయడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తిగా ఫీలవుతున్నారు. విక్రమ్ ప్రభుతో తన పెళ్లి జరుగుతున్న పాటగా ప్రొజెక్ట్ చేయడం వరకు బాగానే ఉంది. కానీ కనీసం క్లోజ్ అప్ లో ఒక్క పిక్ చూపించకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అసలు ఎందుకిలా డిజైన్ చేశారనే అనుమానం కలుగుతోంది. టైం చాలా పరిమితంగా ఉండటంతో ఘాటీ ప్రమోషన్ల స్పీడ్ పెంచాలి. టైటిల్ రోల్ అనుష్కనే కాబట్టి మీడియా ముందుకు రావాల్సి ఉంటుంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైంలో ఏదోలా మేనేజ్ చేశారు కానీ ఈసారి అదే రిపీట్ చేస్తారా అనే డౌట్ లేకపోలేదు. ఆ సినిమా రిలీజ్ టైంలో వీడియో బైట్స్ తప్ప అనుష్క తానుగా ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఈవెంట్ కు రావడం లాంటివి చేయలేదు. ఇప్పుడు ఘాటీ విషయంలో కూడా ఇలాగే చేస్తుందా అంటే ఏమో ఇప్పుడే చెప్పలేం. దర్శకుడు క్రిష్, డాన్స్ మాస్టర్ సుందరం మాస్టర్ కనిపించినంత సేపు కూడా పాటలో అనుష్కని చూపించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. సరే ఇదంతా ఎలా ఉన్నా ఘాటీకి ప్రస్తుతానికి పెద్ద బజ్ లేదు. దాన్ని పెంచాలి. ఇప్పటికే పలు వాయిదాల వల్ల హైప్ తగ్గింది. అప్పుడెప్పుడో చిన్న టీజర్ తో ఆసక్తి పెంచారు కానీ తర్వాత సైలెంట్ అయ్యారు. గంజాయి వ్యాపారంతో మాఫియా డాన్ గా మారిన ఒక మహిళ బయోపిక్ గా రూపొందిన ఘాటీలో యాక్షన్ ఎలిమెంట్స్ చాలానే ఉన్నాయట.



## కన్నప్ప సెన్సార్ పూర్తి.. రన్ టైమ్ కాస్త ఎక్కువే!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న కన్నప్ప రిలీజ్‌కు అంతా సిద్ధమైంది. ఈ నెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన పాటలు, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి సూపర్ స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. దీంతో ఈ సినిమాపై ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా కన్నప్ప మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ రన్‌టైమ్ దాదాపు 182 నిమిషాలు కాగా.. అంటే మూడు గంటల రెండు నిమిషాలుగా ఉంది. మైథలాజికల్ నేపథ్యంలో వస్తోన్న మూవీ కావడంతో రన్‌టైమ్ కాస్త ఎక్కువగానే ఉంది. 195 నిమిషాల నిడివితో ఈ సినిమాను తెరకెక్కించగా.. సెన్సార్ బోర్డ్ 12 కట్స్ చెప్పింది. సీబీఎఫ్‌సీ నిబంధనల ప్రకారం చిత్రం మార్పులకు అంగీకరించింది. రాబందు ఓ చిన్నారిని పై నుంచి పడేయటం.. తిన్నడుకు సంబంధించిన కొన్ని సీన్స్, మూడు పాటల్లోని విజువల్స్‌ను తొలగించారు. మరోవైపు కన్నప్ప అడ్వాన్స్ బుకింగ్స్ రేపటి నుంచి మొదలవుతాయని మంచు విష్ణు ట్వీట్ చేశారు. ఇప్పటికే ఓవర్‌సీస్‌లో బుకింగ్స్ ఓపెన్ కాగా.. తెలుగు అభిమానులకు బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నాయని విష్ణు వెల్లడించారు. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. కృష్ణంరాజు నటించిన భక్త కన్నప్ప సినిమా తర్వాత దాదాపు 50 ఏళ్లకు మరోసారి కన్నప్ప కథ రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేసింది.